పత్రికాప్రకటన కాకినాడ, జూలై, 25 2018.

**ఎస్.హెచ్.జి . బ్యాంక్ లింకేజ్ లక్ష్యాలను అక్టోబరు చివరినాటికి సాధించాలి.**

జిల్లా కలక్టరు కార్తికేయ మిశ్రా.

జిల్లాలో డిఆర్‌డిఏ బ్యాంకు రుణాలను ఎక్కువమంది మహిళలు ప్రయోజనం పొందేలా ఉండాలని కలక్టరు కార్తికేయ మిశ్రా సూచించారు. మంగళవారంనాడు కలక్టరేట్ కోర్టు హాలులో డిఆర్‌డిఏ, విద్యాశాఖ పనుల ప్రగతి పై కలక్టరు సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలక్టర్ కార్తికేయ మిశ్రా మాట్లాడుతూ జిల్లాలో ఉన్నతి పథకం ఎస్.సి, ఎస్.టి సబ్ ప్లాన్ ద్వారా ఈ సంవత్సరంలో నిర్ధేశించిన లక్ష్యాలను ఇప్పటికే సాధించటం పట్ల డిఆర్‌డిఏ అధికారులను కలక్టరు అభినందించారు. వీరికి మరిన్ని నిధులు తీసుకురావడానికి చర్యలు చేపడతామన్నారు. స్త్రీనిధి ద్వారా 81శాతం ఇప్పటి వరకు మహిళలకు ఆర్థిక సహాయం అందించడం జరిగిందన్నారు. 64,133 ఎస్ హెచ్‌జి సంఘాలకు 1344కోట్లు రుణ లక్ష్యం కాగా 29,310 సంఘాలకు 866 కోట్ల రుణాలు మంజూరు చేసి ఇవ్వడం జరిగిందని కలక్టరు తెలిపారు. స్త్రీనిధి అమలులో జిల్లా రాష్ట్రంలో 2వ స్థానంలో ఉందన్నారు. 17,715 మందికి 70.84 కోట్లు లక్ష్యంకాగా 10,541 మందికి 51.13 కోట్లు ఇప్పటి వరకు రుణాలు ఇచ్చారని, రుణ సదుపాయం ద్వారా ఆర్థిక ప్రయోజనం పొందే సభ్యుల సంఖ్య ప్రపోర్షనేట్‌గా పెరగాలన్నారు.

విద్యాశాఖ ప్రగతి పై కలక్టర్ సమీక్షిస్తూ పాఠశాలల్లో అందిస్తున్న మధ్యాహ్నభోజనం నాణ్యత కలిగి ఉండాలని, ఈ పథకం అమలులో ప్రజల సంతృప్తి స్థాయి పెంచాలని కలక్టరు డిఇఓ ను ఆదేశించారు. బాలామృతం పథకం అమలు పట్ల విస్తృత అవగాహన కల్పించాలన్నారు. అంగన్ వాడీ సెంటర్లకు, విద్యుత్, మరుగుదొడ్లు,త్రాగునీరు సౌకర్యం తప్పని సరిగా ఉండాలన్నారు. మద్యాహ్నభోజన పథకం అమలుపై కలక్టరు అకస్మిక తనిఖీలు నిర్వహించి పరిశీలిస్తానని ఆయన తెలిపారు.

ఈ కార్యక్రమంలో జెసి-2 సిహెచ్.సత్తిబాబు, డిఆర్‌డిఏ పిడి ఎన్.మధుసూధనరావు, డిఇఓ ఎస్.అబ్రహం,ఎస్ఎస్ఏ పిఓ యం.శేషగిరి, ఎపిడిలు, తదితరులు పాల్గొన్నారు.

( సమాచార శాఖచే జారీ)